[illegible]

## పరిష్కారం

రఘురాం జానకిని పువ్వుల్లో పెట్టుకొని చూచుకొనేవాడు. కానీ ఇప్పుడు జానకంటే అతనికి ఒక విధమైన నిర్లక్ష్యం ...తూలనాభావం — పెళ్ళయి నాలుగు సంవత్సరాల కాలంలో కన్న బంగారు కలలన్నీ రూపం దాల్చి చెల్లా చెదురైపోయాయి. కళ్ళముందు కలకల లాడుతూ, తప్పటడుగులతో, ముద్దుమాటలతో తిరగవల్సిన చిన్నారి పాప రూపం రెండుసార్లు గర్భస్రావం వల్ల చెదరిపోయింది. రఘురాం ఈ పచ్చినిజాన్ని భరించలేకుండా ఉన్నాడు. తుదకు అగ్నిసాక్షిగా పెళ్ళాడిన భార్య కళ్ళముందున్నా — సంతానం కోసం అతని మనసు అర్రులు చాస్తూ — తుదకు పునర్వివాహం చేసుకోవాలని నిర్ణయించుకొంది. అందుకే చీటికి మాటికి జానకిని కసురుకుంటూ, పరుషంగా మాట్లాడి మనసుని గాయపరుస్తూ ఉన్నాడు. అతని మనసులోని నిర్ణయం గ్రహించిన జానకి ఓ రోజు, "ఏమండీ నన్నిలా చిత్రహింస చేయడం న్యాయం కాదు. మనం అనాధ శరణాలయాని కెళ్ళి మనకు నచ్చిన ఓ బాబుని తెచ్చుకుని పెంచుకొందాం. ఎవరైతేనేం. తల్లిప్రేమకి నోచుకోని పసిపాప-మనం లాలించి, ప్రేమగా పెంచుకుంటే తల్లి వియోగం ఆ పాపకు తీరి పోతుంది. మనకు పుత్రయోగం కలుగుతుంది" అంది. ఈ మాటలు విన్న రఘురాం కోపంతో ఎగిరిపడి — "మా వంశం ఎలాంటిది? ... మా పెద్దలు ఎంత నియమనిష్టలతో, ఉన్నత సాంప్రదాయాలతో, ఉత్కృష్ట స్థానాన్ని పొందిన వారి వంశాన్ని నేనిలా అనామకుడైన, నీతిబాహ్యా జన్మధారి అయిన పిల్లవాణ్ణి పెంచుకుంటే నా కీర్తి ప్రతిష్టలు ఎలా ఏడుస్తాయి!" అన్నాడు.

వెంటనే జానకి తోకతొక్కిన త్రాచుపాము లా "మరి మీరు నేను బ్రతికుండగానే పున ర్వివాహం చేసుకోవాలని నిర్ణయించుకొని మీ డైరీలో రాసుకొన్నారే అప్పుడు మీ వంశగౌరవం ఏమిటి? దానికి పట్టే గతేమిటి?" అని సూటిగా ప్రశ్నించింది.

రఘురాంకి పాలుపోలేదు. గతుక్కుమని— తన నిర్ణయం మార్చుకొని జానకిని ప్రేమగా చూడటం మొదలుపెట్టాడు. ఆమె చెప్పినట్టే చేశాడు.

—కె.మురళీమోహన్

పందిరి పిలిచింది మమతలు అల్లుకుపొమ్మంది. అంటూ తియ్యని పాట.

ఆనంద్ మంచం మీద పడుకొని చేతులు తలక్రింద పెట్టుకొని నాకేమని పిస్తోందో చెప్పనా" అన్నాడు అరమోడ్పు కన్నులతో.

"చెప్పండి" అంది ఆమె వుల్లాసంగా.

"నాకు పెళ్ళయిపోయింది. కాని వాళ్ళు కట్నం యివ్వలేక పోయారు. అందుకని మా అమ్మ కోడల్ని తీసుకురానివ్వలేదు. కోడలు దీర్ఘకాలంగా పుట్టింట్లోనే వుంది. నేను ఒక స్నేహితుడి పెళ్ళి గురించి ఆవూరు వెళ్ళేను. మనసు ఆపుకోలేక మా అత్తారింటికి వెళ్ళేను. అక్కడ నా భార్య నన్ను చూడగానే ఆనందంతో కన్నీరాపుకోలేక పోయింది." అన్నాడు ఆనంద్ తన్మయంగా.

ఆమె ఆనంద్ గుండెల మీద తలపెట్టి "నేనెంత అదృష్టవంతురాల్ని. వూహల్లోనైనా మీ భార్యనయ్యాను." అంది.

"మరి నన్ను చూడగానే నీ కళ్ళెందుకు చెమర్చాయి? చెప్పు నీకూ అటువంటి భావమే కలిగింది కదూ." ఆనంద్ ఆమె చెంపని నిమురుతూ అడిగాడు కుతూహలంగా.

ఆమె లేచి వెల్లకిలా పడుకుని ఒక్క నిమిషం వూరుకుంది, ఏదో తలచుకుంటూ. ఆమె కంటి కొసల నుండి నీరుకారి జుట్టును తడిపింది.

"మీరు మిలటరీలో-విమానం నడిపే పైలట్. యుద్ధమని చెప్పి వెళ్ళిపోయారు. చాలా రోజుల్నించి వుత్తరాలు కూడా లేవు. ఏ సమాచారం లేదు. అతని కోసం మనసంతా చెవులు చేసుకొని-ఏ బూటు చప్పుడయినా ఆయనేనేమో అని-ఆ యిల్లాలు ఎదురు చూస్తుంది-అటువంటి సమయంలో ఆ మోహన విభుడు-కబురు-ఉత్తరం లేకుండా-ఒకానొక సాయం సమయం చల్లగాలితో కబురు చేసి-వాన చినుకులతో వర్తమానమంపి— ఒక శుభ సమయంలో కట్టెదుట సాక్షాత్కరిస్తే ఆయిల్లాలికి ఎలా వుంటుంది? మిమ్మల్ని చూస్తే నాకు అలానే అనిపించింది. క్రొత్త వారిలా అనిపించలేదు." అంది చిగురుటాకులా కంపిస్తూ.

"చూసేవా మనది జన్మాంతర అనుబంధం. అందుకే యిద్దరికీ ఒకేలా అనిపించింది." అన్నాడు ఆనంద్ ఆమెను అక్కున చేర్చుకుంటూ.

"నిన్ను చూస్తుంటే నా హృదయం ఆనందంతో నిండిపోతుంది. కామ వాంఛతో కాలిపోవడం లేదు. దాన్నే మంటారో తెలుసా?" ఆమె మెడ క్రింద గోరుతో గీస్తూ అన్నాడు ఆనంద్.

"ఏమంటారు" వెలిగి పోతున్న మొహంతో అడిగింది.

"అదే ప్రేమ—ప్రేమంటే అదే." ఆమాటంటూనే ప్రేమావేశాన్ని ప్రకటించాడు ఆమెను ఉక్కిరి బిక్కిరి చేస్తూ.

"నువ్వెవరివో తెలుసా-ఎసన్స్ ఆఫ్ మైలైఫ్. నా జీవన మాధుర్యానివి."

"నాపేరదే" అంది మాధురి తియ్యగా.

"నువు చిన్నప్పుడు కూడా యింత తియ్యగా వుండేదానివా! లేకపోతే మీ అమ్మకు భవిష్యత్తు తెలుసా?"

"చిన్నతనంలో తల్లికి తీపి-యవ్వనంలో ప్రియుడికి తీపి-ప్రేమించే వాళ్ళుంటే జీవితం ఎప్పుడూ తియ్యగానే వుంటుంది." అంది మాధురి.

"ఎంత తియ్యగా వుంటుంది?" కొంటెగా అడిగాడు ఆనంద్.

"అబ్బా పాపం నేనేం చెప్పను." అంది మాధురి చిలిపిగా.

"పోనీ నేను చెప్తాను."

"చెవిలో చెప్పండి."

"ఎందుకు-నీకేమైనా చెవుడా"

"నాకు చెవుడనుకోండి. అప్పుడు మీరెలా మాట్లాడతారు?" నవ్వుతూ అడిగింది మాధురి.

"చెవుడు కాదుగానీ నాకు నత్తయితే ఎలా మాట్లాడతానో చెప్పనా?"

"అబ్బ ఒద్దుబాబు నవ్వలేక చచ్చిపోవాలి." అంది మాదురి అప్పుడే నవ్వేస్తూ.

"మాధురీ నిన్ను వదిలి వెళ్ళ బుద్దెయ్యడం లేదు." అన్నాడు ఆనంద్ పది గంటలు చూపిస్తున్న గడియారం వైపు చూసి. మాధురి నిస్సహాయంగా దిగులుగా మొహంపెట్టి అతని గెడ్డం నిమురుతూ "యింటికి వెళ్ళిపోయి పడుకోండి. మళ్ళీ రేపు ఉదయం లేచి ఆఫీసు కెళ్ళాలిగా" అంది.

"అవును. వెళ్ళాలి-మళ్ళీ రేపు సాయంత్రం వస్తానేం" అన్నాడు. భుజం చుట్టూ చెయ్యి వేసి మాధురిని దగ్గరకు తీసుకొని "మరి వెళ్ళిరానా" అన్నాడు.